www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 11 | జూన్ | 2025 పేజీలు : 8

## రేషన్ బియ్యం కోసం పడిగాపులు..!



2లో



## శరవేగంగా అమరావతి
# హైవే పనులు..!

- మూడు ప్యాకేజీల్లో నాలుగు లైన్ల రోడ్ల నిర్మాణం
- కొదుమూరు, బోనకల్ క్రాస్ రోడ్డు వద్ద రింగ్

**ప్రజాపక్షం/ బోనకల్ :** నాగపూర్ అమరావతి హైవే నిర్మాణ పనులు ఖమ్మంజిల్లాలో శరవేగంగా సాగుతున్నాయి. నాగపూర్ నుంచి అమరావతి వరకు 310 కిలో మీటర్ల మేర నాలుగు వరుసల రోడ్డును నిర్మిస్తున్నారు. ఖమ్మం నుంచి విజయవాడ వరకు మూడు ప్యాకేజీల్లో ఈ పనులు సాగను న్నాయి. వివి పాలెం నుంచి బ్రాహ్మణపల్లి వరకు మొదటి ప్యాకేజీలో బ్రాహ్మణపల్లి నుంచి రెమిడిచర్ల వరకు రెండవ ప్యాకేజీలో రెమిడిచర్ల నుంచి విజయ వాడ వరకు మూడవ ప్యాకేజీలో హైవే నిర్మిస్తు న్నారు. మొదటి ప్యాకేజీని అగర్వాల్ కంపెనీ, రెండు, మూడవ ప్యాకేజీ పనులను మెగా ఇంజనీ రింగ్ వర్క్స్ సంస్థ చేపట్టింది. గతంలో నాగపూర్ వెళ్లాలంటే విజయవాడ నుంచి 720 కిలో మీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది. ఈ నాలుగు వరుసల హైవే నిర్మాణం పూర్తయితే కేవలం 310 కిలో మీటర్లు ఐదు గంటల్లో విజయ వాడ నుంచి నాగపూర్

మిగతా 2లో..

# వామ్మో జూన్..!

- ఈ మాసంలో అన్నింటికి అదనపు భారం
- ఒక వైపు పంటలకు పెట్టుబడులు
- మరో వైపు పిల్లల చదువులు
- పేద, మధ్యతరగతి కుటుంబాల్లో గుబులు





జూన్ మాసం వస్తుందంటే మధ్యతరగతి కుటుంబాల్లో గుండెలు గుబేల్ మంటున్నాయి. ఈ మాసంలో ప్రతి ఒక్కరికి అదనపు భారం ఉంటుంది. ఒక వైపు పిల్లల చదువుల ఫీజులు, మరో వైపు రైతులకు పెట్టుబడులు, దుక్కులు దున్నడం, విత్తనాల కొనుగోలు ఇలా అన్నింటికి వేలల్లో ఖర్చులు చుట్టు ముడతాయి. అప్పుల కోసం పరుగులు తీయడం ఆ అప్పులు తీర్చేందుకు ఏడాదంతా కష్టపడటం ఇలా సామాన్యులకు జూన్ మాసం ఒక సవాల్‌గా మారింది.

-ప్రజాపక్షం/ఖమ్మం

2లో



## అడ్డగోలుగా
# ఇసుక అక్రమ రవాణా..!

- ఆంధ్రా నుండి తెలంగాణకు యథేచ్ఛగా తరలింపు
- ఏలూరు, విస్సన్నపేట, చింతలపూడి, తిరువూరు దళారులదే హవా
- చోద్యం చూస్తున్న అధికారులు
- డిమాండ్‌ను బట్టి ధర నిర్ణయిస్తున్న వైనం

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఆంధ్ర నుండి తెలంగాణకు ఇసుక అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది. రాత్రి పగలు తేడా లేకుండా లారీలు, టిప్పర్ల ద్వారా దర్జాగా సత్తుపల్లి, వేంసూరు మండలాలకు ఇసుకను తర లించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఆంధ్ర సరిహద్దు ప్రాంతా లైన మల్లీశ్వరం రాఘవాపురం, మేడిశెట్టి వారి పాలెం, సీతానగరం, చను బండ తదితర గ్రామాలకు బిల్లులు తీసుకుంటున్న దళారులు దర్జాగా తెలం గాణకు తరలించి టన్ను ఇసుకను రూ.1200 నుండి 1300 కు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో లారీ కెపాసిటీ 30 టన్నులు ఉండగా, 40 టన్నుల ఇసుకను లోడింగ్ చేసుకుని లారీలు, టప్పర్లు తిరుగుతున్నా అధికారులు ఆ వైపుకు చూడకపోవటం పలు అనుమానాలకు తావిస్తుంది. అడపా,దడపా పోలీసులు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వాహనాలను పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నా. రవాణా, మైనింగ్ శాఖాధికారులు మాత్రం ఆ వైపుగా దృష్టి

మిగతా 2లో..

## ప్రశ్నించే కమ్యూనిస్టులపై
# కక్ష కట్టిన మోడీ, అమిత్‌షా




- ఆపరేషన్ కగార్ నియంత పాలనకు పరాకాష్ట
- స్థానిక ఎన్నికల్లో కమ్యూనిస్టు సత్తా చాటుదాం
- ప్రజా తీర్పుకు తగిన న్యాయం జరిగింది
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ప్రశ్నించే కమ్యూనిస్టులపై నరేంద్రమోడి, అమీత్ షాలు కక్ష కట్టి బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు విమర్శించారు. మంగళవారం పాల్వంచ మండల పరిధి లోని పాండురంగాపురం గ్రామంలో

మిగతా 2లో..

# శరవేగంగా అమరావతి హైవే పనులు..!



(మొదటిపేజీ తరువాయి)

చేరుకోవచ్చు. విజయవాడ నుంచి వెస్ట్ బైపాస్ ద్వారా అమరావతి వెళ్లేందుకు సులువుగా ఉంటుంది. ఖమ్మంజిల్లాలో మే 2024న పనులు ప్రారంభించి శరవేగంగా రోడ్డు నిర్మిస్తున్నారు. చింతకాని మండల పరిధిలోని కొదుమూరు వద్ద రింగ్ రోడ్డును నిర్మిస్తున్నారు. ఇందుకు అవసరమైన భూ సేకరణను కూడా పూర్తి చేశారు. దేవరపల్లి హైవేను నాగపూర్ అమరావతి హైవే క్రాస్ చేస్తుంది. అందుకే ఇక్కడ రెండు హైవేలలో ప్రయాణించే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా రింగ్ ఏర్పాటు చేస్తున్నారు. బోనకల్ మండలం బోనకల్ క్రాస్ రోడ్డు వద్ద వైరా బోనకల్ క్రాస్ రోడ్డు, మధిర బోనకల్ క్రాస్ రోడ్డుపై ఫ్లైఓవర్‌లు నిర్మించడంతో పాటు ఇక్కడ హైవే నుంచి దిగేందుకు లేదా హైవేపైకి ఎక్కేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఈ హైవే నిర్మాణం పూర్తయితే ఖమ్మంనుంచి 90 కిలో మీటర్ల వ్యవధిలో విజయవాడ చేరుకోవచ్చు. ఇప్పుడు ఖమ్మం నుంచి విజయవాడ వెళ్లాలంటే కోదాడ వెళ్లి నేషనల్ హైవే 65 ద్వారా విజయవాడ చేరుకుంటున్నారు. ఈ హైవే నిర్మాణంతో సమయం, ఖర్చు రెండు ఆదా కానున్నాయి. ఖమ్మం నుంచి విజయవాడ వరకు మూడు ప్యాకేజీల పరిధిలో తొమ్మిది చోట్ల హైవేపైకి రాకపోకలకు అవకాశం కల్పిస్తున్నారు.

# రేషన్ బియ్యం కోసం పడిగాపులు..!

**ప్రజాపక్షం/పెనుబల్లిః** రేషన్ బియ్యం కావాలంటే పడిగాపులు పడాల్సిందే.. డీలర్ కి సైతం తప్పని ఆగచాట్లు. మండలంలో మొత్తం 17 వేల 132 రేషన్ కార్డులు ఉన్నాయి. లబ్ధిదారులు 46 వేల 636 మంది ఉన్నారు. ఒక్కొక్కరికి ఆరు కేజీల బియ్యం పంపిణి చేయాలి. ఐతే కేంద్ర ప్రభుత్వం మూడు నెలలకి సరిపడా బియ్యం ఒకేసారి పంపిణి చేయాలి అని తెలపటంతో ఇబ్బందులు మొదలు అయ్యాయి. రేషన్ షాప్ వద్ద లబ్ధిదారులు ఒక్కొక్కరు మూడు సార్లు వేలిముద్రలు వేయాలి. అనంతరం బియ్యం తూకం వెయ్యాలి. అన్ని ఒకే అయితేనే బియ్యం పంపిణి జరుగుతుంది. ప్రతి కార్డు కి సుమారు పది నుండి పదిహేను నిమిషాలు పడుతుంది. అప్పటి వరకు లబ్ధిదారులు పడిగాపులు పడాల్సిందే. ఇందులో ప్రధాన సమస్య నెట్.. సరిగా పని చేస్తే ఓకే లేదంటే జాప్యం తప్పదు. బియ్యం. జూన్, జూలై, ఆగస్టు నెలలకు పంపిణి చేసున్నారు. మండలం మొత్తం రెండు లక్షల 98 వేల 391కేజీలు పంపిణి జరుతుండగా. కాంగ్రెస్ ప్రభుత్వం లో కొత్తగా సభ్యులు చేరిక తో అదనంగా రేషన్ పంపిణి పెరిగిందని డీలర్లు తెలిపారు. మండలంలో మొత్తం 28 రేషన్ షాపులు ఉండగా పంచాయతీ లు 33 ఉన్నాయ్. ఏ రేషన్ షాప్ వద్ద చుసిన లబ్ధిదారులు పడిగాపులు పడి ఎదురు చూడాల్సిందే.

# అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా..!

(మొదటిపేజీ తరువాయి)

సారించకపోవటం విడ్డూరంగా కనిపిస్తుంది. ఆంధ్ర రాష్ట్రంలోని రాజమండ్రి, కొవ్వూరు, ఫెర్రీ ఇసుక ర్యాంపుల ఇసుకకు సత్తుపల్లి మండలాలలో భారీగా డిమాండ్ ఉండడంతో, ఏలూరు, చింతలపూడి, తిరువూరు, విస్సన్నపేట తదితర ప్రాంతాలకు చెందిన లారీ ఓనర్లు ఇసుక బ్రోకర్ల అవతారం ఎత్తి , అక్రమంగా తెలంగాణలోకి చొరబడి ఇసుకను అమ్మి భారీగానే సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రులు లోడ్ అయిన లారీ టిప్పర్లను సరిహద్దు ప్రాంతాలైన సీతానగరం, రాఘవాపురం, విస్సన్నపేట, చనుబండ తదితర ఏరియాలలోని వే బ్రిడ్జిల వద్ద ఉంచి తెల్లవారుజామున తెలంగాణలోకి చొరబడుతున్నారు ఇసుక అక్రమార్కులు. వీరు ప్రత్యేకంగా కొన్ని గ్రామాలలో ముఠా సభ్యులను ఏర్పాటు చేసుకొని అన్లోడింగ్ ప్రక్రియను గుట్టు చప్పుడు కాకుండా చేస్తుంటారు. తెలంగాణలో ఇసుక లభ్యమవుతున్నా ధర భారీగా ఉండటంతో తెలంగాణలోని లారీ యజమానులు సైతం తెలంగాణ ఇసుకను పట్టించుకోవటం లేద.ఇదే సందర్భంలో ఆంధ్ర రాష్ట్రంలో టన్ను ఇసుక రూ. 250కి లభ్యమవుతుండడంతో, ఆంధ్ర రాష్ట్రంలో తెలిసిన వారి ఆధార్ కార్డులతో టన్ను రూ.250 కి కొనుగోలు చేసి తెలంగాణకు తరలించి అక్రమంగా అమ్ముకుంటు న్నారు. అన్ని ఖర్చులు పోను సుమారు ఒక్కో ట్రిప్పు కి రూ.15 వేల నుంచి 20 వేల లాభం వస్తుండడంతో దందాను యదేచ్ఛగా నిర్వహిస్తూ తెలంగాణకు భారీ నష్టాన్ని మిగుల్చుతున్నారు. కొన్ని లారీలకు తెలంగాణ పర్మిట్లు లేకపోయినా ధైర్యంగా ప్రవేశిస్తున్నారంటే వారికి వెనుక నుంచి కొందరి హస్తం ఉన్నట్లు తెలుస్తుంది. అధికారులు ఇసుక వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఇసుకాసురులు ఆడిందే ఆట, పాడింది పాటగా వ్యవహరిస్తున్నారు. మైనింగ్, రవాణా, రెవిన్యు శాఖాధి కారులు ఆంధ్ర నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలపై ఓ కన్నేసి ఇసుక అక్రమ రవాణాను అరికడతారో లేదో చూడాలి మరి.

# వామ్మో జూన్..!

**ప్రజాపక్షం/ఖమ్మం టౌన్ :** మరికొన్ని రోజుల్లో బడి గంట మ్రోగనుంది. ఇన్నాళ్లు ఆటపాటల్లో మునిగిన విద్యార్థులు బడిబాట పట్టనున్నారు. జూన్ 12న పాఠశాలలు తెరుచుకోవడంతో తల్లిదండ్రుల్లో టెన్షన్ మొదలవుతుంది. పిల్లలను బడిలో చేర్పించటం, ఫీజులు, పుస్తకాలు, యూనిఫాం, సంచులు, రవాణా ఛార్జీలు, ఇతర సామాగ్రి కొనుగోలు వంటివి ఉంటాయి. వీటికి వేలాది రూపాయలు చెల్లించాలి. మరో వైపు ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల్లో అడ్డు అదుపు లేకుండా పెరిగిన ఫీజులను చూసి తల్లిదండ్రులు భయపడుతున్నారు. కొన్ని పాఠశాలల్లో ఎల్‌కెజి విద్యార్థులకు సుమారు రూ. 10వేల నుండి రూ. 20వేల దాకా వసూలు చేస్తున్నారు. కార్పోరేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు మొదట చెల్లించాల్సి ఉంటుంది. తమ పిల్లలకు ఏది తక్కువ కాకూడదనే భావనతో తల్లిదండ్రులు వస్తువులు ఎంత ఖరీదైనా సరే కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్‌లో షూ, పుస్తకాలు, బ్యాగులు ఇలా అన్ని రకాల వస్తువుల ధరలు పెరగడం తల్లిదండ్రులకు భారంగా మారింది. ఇంకా పుస్తకాల ధర చూస్తే మతి పోవాల్సిందే. ఎల్‌కెజి, యుకెజి పిల్లలకు వెయ్యి రూపాయలకు తగ్గకుండా నోటు పుస్తకాలు అవుతున్నాయి. ఇవ్వన్ని చూసి తల్లిదండ్రులు ఇప్పుడే లెక్కలు వేసుకుంటున్నారు. జూన్ నెల వచ్చిందంటే రైతులపైన పెట్టుబడి భారం ఉంటుంది. ఈ సమయంలో వ్యవసాయ పనులు ప్రారంభమవుతాయి. ఇప్పటికే తొలకరి వర్షాలు కురవడంతో రైతులు సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. విత్తనాలు, ఎరువుల కొనుగోలు చేయడంతో పాటు దుక్కుల ఖర్చులు ఉంటాయి. మొత్తంగా ఈ సీజన్ ప్రారంభంలో ఎకరాకు కనీసం రూ. 20వేల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. చేతిలో చిల్లిగవ్వ లేకుండా సాగు ప్రారంభించిన రైతులు పెట్టుబడుల కోసం వెతుకులాటలో ఉన్నారు. బ్యాంకులను, వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. మరో వైపు విత్తనాలు, ఎరువుల ధరలు ఈ ఏడాది అమాంతం పెరగడంతో రైతులకు మరింత భారం కానుంది.

# ప్రశ్నించే కమ్యూనిస్టులపై కక్ష కట్టిన మోడీ, అమిత్‌షా








(మొదటిపేజీ తరువాయి)

సిపిఐ పాల్వంచ మండల 19 మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన కూనంనేని తొలూత అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లర్పించి మహాసభ ప్రాంగణంలో మహాసభ ప్రారంభ సూచీగా అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాళ్ల కేశవరావు, పలు వరు మవోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జీతో నాయ్య విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక వేళ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకుంటే సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణకు ఆదేశించాలన్నారు. ఘటనపై ప్రధాని మోడి, హోం మంత్రి అమీత్ షా శత్రుదేశంపై విజయం సాధించిన రీతిలో స్పందించడం విచారకరం అన్నారు. స్థానికి ప్రజల హక్కులు, వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని ఏకపక్షంగా ఎన్‌కౌంటర్ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. దీనిని శాంతి భద్రతలకు విఘాకం కలిగించే చర్యగా చూడాలన్నారు. 2026 మార్చి 31 నాటికి నక్సలైట్లను అంతమొందించడమే లక్ష్యంగా పెట్టుకుని ఏకపక్ష ఎన్‌కౌంటర్లు చేస్తుండటం, తాము శాంతి చర్చలకు సిద్ధమంటూ మావోయిస్టులు ప్రకటిస్తున్నప్పటికీ పట్టించుకోకుండా ఉద్దేశ్య పూర్వకంగానే ఎన్‌కౌంటర్‌లు చేస్తున్నారనే విషయం స్పష్టంగాతెలుస్తోందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయితీలో సిపిఐ ప్రాతినిధ్యం ఉండేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. తనను ఎంఎల్‌ఏగా గెలిపించిన ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని, గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. విషయ అవగాహన,పరపక్వత లేని అనర్హతపిటీషన్ వేసి కోర్టు సమయాన్ని వృధా చేశారని, ప్రజాతీర్పుకు సరైన న్యాయం లభించిందన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా మాట్లాడుతూ దోపిడీ, అణిచివేతకు గురవుతున్న ఏజెన్సీ పల్లెల ప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నాంధి పలికి ఆధునికత వైపు నడిపించింది ఎర్రజెండానే అన్నారు. అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని, అన్యా యం, దోపిడి, అణిచివేత ఉన్నంత కాలం ఎర్రజెండా ఉటుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పూర్తి అవగాహనతో ప్రజా సమస్యలపై స్పందించాలని పిలుపునిచ్చారు. గుండాల నాగరాజు, నిమ్మల రాంబాబు, కొంగర అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం తో పాటు నాయకులు నరాటి ప్రసాద్, వీసంశెట్టి పూర్ణ చంద్రరావు, అడుసుమల్లి సాయిబాబా, ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, వీ పద్మజ, ప్రజా సంఘాల నాయకులు చెన్నయ్య, కొండల రావు, వెంకటేశ్వర్లు, వెంకట్రావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, మేరమ్మ, శివరావు, పద్మ, రాంబాబు, శ్రీను, మోహన్, హరి, రాంగా రావు, చందూలాల్, ప్రభావతి, వీరమోహన్ రావు, విజయ, లింగేశ్వర్, పెద్ద వెంకటరామయ్య, రమేష్, సతీష్, జకరయ్య, చచ్చీరాం, కృష్ణ, రవి, అమృతరావు, వాసు, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా మహిళల ద్వారా ఇసుకపాయింట్ నిర్వహణ : కలెక్టర్



**ప్రజాపక్షం/చింతకాని :** జిల్లా వ్యాప్తంగా మహిళల ద్వారా ఇసుకపాయింట్ నిర్వహణ ఏర్పాటు చేశామని మహిళా సమాఖ్యలపైపెట్టిన నమ్మకం నిలబెట్టాలని జిల్లా కలెక్టర్ మజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం చింతకాని మండలం చిన్నమండవలో సింధు గ్రామసమాఖ్య ఆధ్వర్యంలో నడుస్తున్న ఇసుక రిచ్‌ను పరిశీలించారు.. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కూపన్ ఆధారంగా మాత్రమే ఇసుక పాయింట్ నుంచి ఇసుక తరలించాలన్నారు. లోడ్ అవుతున్న ట్రాక్టర్ వద్ద ఉన్న కూపన్ ను కలెక్టర్ పరిశీఇంచి ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇసుక రిచ్ వ్ద 10 రోజుల్లో చెక్‌పోస్టు వంటిది మహిళలు ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు.అంతకు ముందు మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన స్త్రీ టీకేఫ్ ను పరిశీలించి ఆదాయ వ్యయాల గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఆర్థిక స్వావలంభన సాధించలాన్నారు. మహిళలు స్త్రీ శక్తి భవన్ అసంపూర్తిగా ఉండటంతో రూ. 5లక్షల చెక్కు మంజూరీ చేసి నెలరోజుల్లో భవన నిర్మాణం పూర్తి చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, తహసీల్దార్ అనంతరాజు, ఐకేపీ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల నిర్ణయం మేరకే ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలు చేపట్టాలి

**ప్రజాపక్షం/ఇల్లెందు:** లబ్ధిదారుల నిర్ణయం మేరకే ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలు చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏజే రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ఏలూరి లక్ష్మీ నారాయణ భవన్‌లో మంగళవారం మండల నాయకుడు తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో మాట్లాడారు. లబ్ధిదారులను బెదిరించి గుత్తేదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అధికార పార్టీ నాయకులు చూస్తున్నారని, ఇది సరైనది కాదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధిత లబ్ధిదారుల వివరాలు కార్యాలయంలో ప్రదర్శించాలని, పెట్టుబడి పెట్టలేని పేదలకు ప్రభుత్వమే తగిన మార్గం చూపించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు అధికారపార్టీ నాయకుల మాట వినకపోతే బిల్లులు రావనే భయం లబ్ధిదారుల్లో ఉందని ఈమేరకు సంబంధిత అధికారులు సందేహాలు తీర్చాలని సీపీఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు అబ్దుల్‌నభీ, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, సుల్తానా, మాదారపు వెంకటేశ్వర్లు, ఆలేటి సంధ్య, మరియా, కొడెం బోస్ తదితరులు పాల్గొన్నారు.

# కుట్రపూరిత రాజకీయాలకు చెంపపెట్టు



**సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

ప్రజాపక్షం/కొత్తగూడెంటౌన్ : కొత్తగూడెం శాసన సభ సభ్యులు కూనంనేని సాంబశివరావుపై వేసిన అనర్హత పిటిషన్ గౌరవ హై కోర్ట్ డిస్మిస్ చేయడం కుట్రపూరిత రాజకీయాలకు చెంపపెట్టు లాంటిదని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. అనర్హత పిటిషన్ డిస్మిస్‌పై సోమవారం ఆయన స్పందిస్తూ నియోజకవర్గ ప్రజలు ఏకపక్షంగా కూనంనేనిని కోరుకున్నారని, ప్రజాస్వామ్య పద్దతిలో ఎమ్మెల్యేగా గెలిచినా కూనంనేని అర్హుడు కాదంటూ తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేసేందుకు ప్రయత్నాలు జరిగాయని అన్నారు. ప్రజల అభిష్టానికి భిన్నంగా దొడ్డిదారిన అందలం ఎక్కాలని కుట్ర చేసిన వ్యక్తులకు కోర్టు గట్టి సమాధానం చెప్పిందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అడ్డంకులు తొలగిపోయాయని, భవిష్యత్తులో రెట్టింపు ఉత్సాహంతో కూనంనేని ప్రజలకు సేవలందిస్తారని, నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి సాధిస్తుందని స్పష్టం చేశారు.

# వెల్‌నెస్ సెంటర్‌లో సమస్యలు పరిష్కరించాలి



**-ఎస్‌జిపిఏటి ఖమ్మంజిల్లా యూనిట్**

ప్రజాపక్షం/ఖమ్మం : ఖమ్మంజిల్లాలో వేలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు, జర్నలిస్టులకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే ఆశయంతో ప్రారంభించిన వెల్‌నెస్ సెంటర్‌లో తిష్టవేసిన సమస్యలను సత్వరం పరిష్కారించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్‌జిపిఏటి) ఖమ్మంజిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పరిశ పుల్లయ్య, రాయల రవికుమార్ లు డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా ప్రతినిధి బృందం ఖమ్మం వెల్‌నెస్‌సెంటర్‌ను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు వంద మందికిపైగా వెల్‌నెస్ సెంటర్‌కు వస్తుండగా తమకు కావాల్సిన మందులు సరిపడ ఇవ్వడం లేదని, షుగర్ పరీక్ష కోసం రెండు రోజులు తిరగాల్సి వస్తుందని, వేచి ఉండటానికి ప్రత్యేక హాల్, కూర్చోవడానికి సరిపడ కుర్చీలు కూడా లేవని పలువురు పెన్షనర్ల ఆవేదనను ఇప్పటికైనా అధికారులు పరిశీలించి తగు సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం డిమాండ్ చేస్తుంది. అదే సమయంలో వెల్‌నెస్ సెంటర్ కోసం ప్రత్యేకంగా నూతన భవనం ఏర్పాటు చేయాలని భవనం నిర్మించేంత వరకు తాత్కాలికంగా వసతులతో కూడిన ప్రభుత్వ భవనంలో వెల్‌నెస్ సెంటర్ నిర్వహించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వైద్య పరీక్షల నిమిత్తం వస్తున్న పెన్షనర్లు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, జర్నలిస్టులు ల్యాబ్ సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనారోగ్యంతో ఉన్న వారు వైద్య పరీక్షల నిమిత్తం రెండు మూడు రోజులు తిరగాల్సి వస్తున్నందున వెల్‌నెస్ సెంటర్ కోసం ప్రత్యేక ల్యాబ్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. కనీసం బిపి మిషన్లు కూడా లేకపోవడం శోచనీయమని సత్వరం బిపి మిషన్లు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. వేలాది మంది పెన్షనర్లు, ఉద్యోగ, ఉపాధ్యాయ, జర్నలిస్టులు ఆధారపడిన వెల్‌నెస్ సెంటర్‌లో తక్షణం కనీస మౌలిక వసతులు కల్పించాలని, వైద్య పరికరాలను సమకూర్చాలని లేని పక్షంలో ఆందోళనను చేపడతామని పరిశ పుల్లయ్య, రవికుమార్ లు హెచ్చరించారు. వెల్‌నెస్ సెంటర్‌ను సందర్శించిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు పి. వీరభద్రరావు, పివిఆర్‌కె ప్రసాద్, పెన్షనర్లు కెవి రమణారావు, ఎం. కృష్ణయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# గంగనమ్మ దేవాలయానికి విద్యుత్ సౌకర్యం



**-విరాళంగా అందజేసిన లక్ష్మీ శ్రీనివాసరెడ్డి**



ప్రజాపక్షం/ఖమ్మం : ఖమ్మంజిల్లా తిరుమలాయపాలెం మండల పరిధిలోని రాజారం గ్రామంలో అనేక దశాబ్దాలుగా గంగనమ్మను స్థానికులు పూజిస్తున్నారు. వరాలు ఇచ్చే గ్రామ దేవతగా పేరొందిన గంగనమ్మ దేవాలయానికి విద్యుత్ సమస్య ఉండేది. గ్రామంలో యాదవ సామాజిక వర్గంతో పాటు ప్రతి ఒక్కరూ మృగశిర కార్తెలో పెద్ద ఎత్తున ఇక్కడ జాతర నిర్వహిస్తారు. రెండు రోజుల పాటు జరిగే ఈ జాతరకు సంబంధించి దేవాలయానికి విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో స్థానికులు లక్ష్మీ శ్రీనివాసరెడ్డిని (ఎల్‌ఐసి)ని గ్రామస్తులు కోరారు. అడిగినదే తడవుగా రూ. 35వేలు ఖర్చు పెట్టి దేవాలయానికి శ్రీనివాసరెడ్డి దంపతులు విద్యుత్ సౌకర్యం కల్పించారు. జాతర సజావుగా సాగేందుకు శ్రీనివాసరెడ్డి ఆయన అనుచరులు, భక్తులు విశేష కృషిచేశారు.ఈ సందర్భంగా గంగనమ్మ భక్తులు శ్రీనివాసరెడ్డి కుటుంబం అందించిన సహాయ సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కల్తీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు





ప్రజాపక్షం/నేలకొండపల్లి : కల్తీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు బి.సరిత హెచ్చరించారు. మండల కేంద్రం లోని రైతు వేదిక లో మంగళవారం విత్తన డీలర్లతో సమీక్ష సమావేశం లో ఆమె మాట్లాడారు. డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రికార్డుల ప్రకారం స్టాక్ లేకుంటే స్టాక్ ను సీజ్ చేసి యాజమాని పై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఎరువులు కృత్రిమ కొరత సృష్టించే వారిపై శాఖ పరమైన చర్యలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. రైతులు కొనుగోలు చేసే ప్రతీవస్తువు కు రశీదు లు సూచించారు. గ్రామాలకు వచ్చి విత్తనాలు విక్రయించే వారి పై తమకు సమాచారం అందించాలని సూచించారు. ఫర్టిలైజర్స్ అండ్ ఫస్టిసైడ్స్ రెస్టారెంట్ వద్ద ధరల పట్టికను ఏర్పాటు చేయాలని సూచించింది. అధిక ధరలకు విక్రయిస్తే సహించేది లేదని తెలుస్తోంది. ఈ సమావేశంలో మండల వ్యవసాధికారి యం.రాధ, డీలర్స్ ధీరావత్ రాధాకృష్ణమూర్తి, గెల్లా వెంకటేశ్వరరావు, ఏఈవో లు అవినాష్, దుర్గాభవాని, శిరీష జరిగింది. అనంతరం మండలం లోని వివిధ గ్రామాలలో పాఠశాలలను తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు.

# నేడు సిపిఐ బోనకల్ మండల మహాసభ

ప్రజాపక్షం/బోనకల్ : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బోనకల్ మండల 17వ మహాసభ బుధవారం ముష్టికుంట్ల గ్రామంలో జరుగుతుందని సిపిఐ మండల కార్యదర్శి వెంగళ ఆనందరావు నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలకు 150 మంది ప్రతినిధులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. మండల మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు, జిల్లా సమితి సభ్యులు హాజరుకానున్నట్లు ఆనందరావు తెలిపారు. ఈ మహాసభలు అమరజీవి జక్కా నాగభూషణం ప్రాంగణంలో జరుగుతాయన్నారు.

# మధిరలో సిపిఐ జిల్లా మహాసభలు

**-14న ఆహ్వాన సంఘం ఏర్పాటు**

ప్రజాపక్షం/ మధిర: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మంజిల్లా మహాసభలు జూలై 19, 20 తేదీల్లో మధిర పట్టణంలో నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి, మందడపు రాణి నేడొక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మధిరలోని సిపిఐ కార్యాలయంలో మండల పరిధిలోని సిపిఐ ముఖ్యుల సమావేశం జరిగింది. సమావేశంలో రవి మాట్లాడుతూ ఈ మహాసభల నిర్వహణకు సంబంధించి 14న ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఆహ్వాన సంఘ ఏర్పాటు సమావేశానికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ములజితేందర్ రెడ్డి లు హాజరుకానున్నారని రవి, రాణి లు తెలిపారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమచరిత్రను నేటి తరానికి తెలియజేసేవిధంగా మహాసభల నిర్వహణ ఉంటుందని వారు తెలిపారు. అదే సమయంలో గత మహాసభల నుంచి ఈ మహాసభల వరకు పార్టీ కార్యాచరణపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, జిల్లా సమితి సభ్యులు ఎంఏ రహీం, పి.ప్రకాషరావు, మడుపల్లి లక్ష్మణ్, చావా మురళి, ఏఐటియుసి డివిజన్ కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ బడిబాట



ప్రజాపక్షం/బోనకల్ : మండల పరిధిలోని గోవిందాపురం(ఎల్) గ్రామంలో ఎస్సీ ప్రైమరీ స్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు అనిత మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న ఉచిత విద్యను ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. ఇప్పటికే ఉచిత యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు పాఠశాలలకు చేరవేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధి జరుగుతుందని, సమాజంలో ప్రతిఒక్కరూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని తెలిపారు. ఎక్కువ మంది పిల్లలను పాఠశాలల్లో చేర్పించి అత్యధిక మంచి నమోదు అయ్యేలా కృషి చేయాలని గ్రామ ప్రజలను, పిల్లల తలిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న మంచినీటి ట్యాంక్ కూల్చివేత



ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం : తిరుమలాయపాలెం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన మంచినీటిని సరఫరా చేసేందుకు సుమారు 45 సంవత్సరాల క్రితం 1.2లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంక్‌ను పంచాయతీరాజ్‌శాఖ నిర్మించింది. సుమారు 43 సంవత్సరాలుగా తిరుమలాయపాలెం ప్రజలకు మంచినీటిని అందించింది. ఇప్పుడు ఆ ట్యాంక్ శిథిలావస్థకు చేరడంతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ ఆర్‌డబ్ల్యుస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మంచినీటి ట్యాంక్ పిల్లర్స్‌కు బాంబులు అమర్చి పక్క భవనాలకు ఎలాంటి అవరోధాలు వాటిల్లకుండా కూల్చడం జరిగిందని ఎంపిడిఓ ఎస్కే సిలార్‌సాహెబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ పి.సూర్యనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్ ఖలీల్, పంచాయతీ కార్యదర్శి పి.సుజాత, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రామాలయ వార్షికోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/కామేపల్లి: పండితాపురం గ్రామంలోని శ్రీ రామాలయ దేవాలయం మూడోవ వార్షికోత్స వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి గణపతి బొట్ల మధుసూదన్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు బోనాలు ఎత్తుకొని గ్రామదేవత లైన బొడ్డయి, ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం రామాలయంలో సీతారాముల కళ్యాణం చేశారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణంతో పాటు ఆధ్యాత్మికత చోటు చేసుకుంది.

# రేగుల గండి ఆదివాసి గ్రామానికి కరెంట్ ఏర్పాటు చేయండి



ప్రజాపక్షం/మణుగూరు: రేగుల గండి గ్రామానికి కరెంటు లేక అంధకారంలో జీవిస్తున్నారని, గత ప్రభుత్వాలు, నేటి ప్రభుత్వాలు ఆ గ్రామానికి కరెంటు కల్పించాలని గ్రామస్తులు ఎన్నో సార్లు అధికారులకు విన్నవించుకున్నారని సిపిఎం మండల కార్యదర్శి సత్ర పల్లి సాంబశివరావు అన్నారు. మంగళవారం మణుగూరు కరెంటు ఏఈ కి సోలార్ సోలార్ కరెంటు వద్దని శ్వాశత పరిష్కారానికి కరెంటు ఏర్పాటు చేయాలని గతంలో సోలార్ లైట్లు ఏర్పాటు చేసి ఫలితం లేదని అది పాడై ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా శ్వాశతో కరెంటు ఏర్పాటు చేసి రేగుల గండి ఆదివాసి 66 కుటుంబాలకు న్యాయం చేయాలని, వారి పిల్లల చదువుకు గాని మరి ఇతర ఏ అవసరానికైనా కరెంటు ఎంతో అవసరమని ఈ సమస్యను పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుండి భీమయ్య, గుండి రమేష్, కారం జోగయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# చాతకొండ ఆరవ బెటాలియన్‌ను సందర్శించిన ఎస్పీ



ప్రజాపక్షం/లక్ష్మీదేవిపల్లి : లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ ఆరవ బెటాలియన్ ను కమాండెంట్ డి శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ హిత్ రాజు 6వ బెటాలియన్ ను మంగళవారం సందర్శించి నూతనంగా 100 మంది తో ఏర్పాటు చేసిన ఎస్డిఆర్ఎఫ్ బెటాలియన్ పోలీస్ సిబ్బంది అధునాతనమైన పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏవిధమైన విపత్తులు, ప్రమాదాలు, వరదలు సంభవించిన మన ఎస్డిఆర్ఎఫ్ ముందుండి ప్రజలను కాపాడి వారికి రక్షణ గా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ డి.శ్రీనివాసరావు, ఆర్ఐలు, బెటాలియన్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా వార్డుల విభజన చేపట్టాలి



ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : కొత్తగూడెం కార్పొరేషన్ వార్డుల విభజన ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని, అభ్యంతరాలు తెలపడానికి అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేయాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ వార్డుల అభ్యంతరాలపై మున్సిపల్ మేనేజర్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ. వార్డుల విభజన భౌగోళిక హద్దులు గందరగోళంగా ఉన్నాయని ఆరోపించారు. శాస్త్రీయంగా వార్డుల విభజన చేపట్టాలని సూచించారు. హడావుడిగా పేపరు ప్రకటన ఇచ్చి, పూర్తి స్థాయిలో ప్రజలకు సమాచారం ఇవ్వకుండా, రాజకీయ పార్టీలు సంఘాలతో ఎలాంటి సంప్రదింపులు లేకుండా ఏకపక్షంగా వార్డుల విభజన చేయడం సరైనది కాదని ఆరోపించారు. అభ్యంతరాలు,అభిప్రాయాలు,సూచనలు తెలపడానికి అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.వార్డుల విభజన ప్రక్రియ చేపట్టడానికి ఎంపిక చేసుకున్న ప్రాతిపదిక ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. కార్పొరేషన్ కమిషనర్ గా ఐఏఎస్ స్థాయి అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జునుమాల నగేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి మెడలో బంగారం గొలుసు చోరీ

ప్రజాపక్షం/చంద్రుగొండ: ఇంటి ఆవరణలో నిద్రిస్తున్న వృద్ధురాలి మెడలో బంగారం గొలుసును చోరి చేసిన సంఘటన మంగళవారం మండలంలో వెలుగులోకి వచ్చింది. బాధితురాలు, పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బెండాలపాడు గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు బండి జోగయ్య, రాధమ్మ దంపతులు ఇంటి ఆవరణలోని రేకుల షెడ్‌లో నిద్రిస్తున్న సమయంలో మంగళవారం తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో వృద్ధురాలి మెడలో ఉన్న సుమారు నాలుగు తులాల బంగారం గొలుసును గుర్తు తెలియని వ్యక్తి వచ్చి బలవంతంగా మెడలోంచి లాక్కెని వెళ్లిపోయాడు. వృద్ధ దంపతులు కేకలు వేయగా గ్రామస్తులు అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇచ్చే లోపు దొంగ పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు గ్రామాన్ని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్, జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ శివరామక్రిష్ణలు సందర్శించి, విచారణ చేపట్టారు. గ్రామంలో అనుమానితంగా సంచరించే వారి వివరాలు పోలీసులకు తెలియజేయాలని డిఎస్పి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

## 26న జరిగే సిపిఐ మణుగూరు పట్టణ, మండల
# మహాసభలు జయప్రదం చేయండి



ప్రజాపక్షం/మణుగూరు: ఈ నెల 26వ తేదీన జరుగు సిపిఐ మణుగూరు పట్టణ, మండల మహాసభలు జయప్రదం చేయాలని మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ లు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం విఠల్ రావు నగర్ గ్రామంలో సీపీఐ ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ 100 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటంలో అనేక ఉద్యమం లో పోరాటాలు కొనసాగించారని, భూమి కోసం, భుక్తి కోసం అనేక పోరాటాలు కొనసాగించారన్నారు. దేశ స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటాలు కొనసాగించారని, ప్రత్యేక రాష్ట్రాలు విభజన కోసం పని చేశారని వారన్నారు. పార్టీ ఈ నెల 26వ తేదీన జరుగు మండల, పట్టణ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఐతన బోయిన వెంకన్న, రావుల రాములు, బొజ్జ సదానందం, రాజయ్య, దిండు లక్ష్మయ్య, నర్సయ, వెంకన్న, సాయిలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/ఇల్లెందు: టేకులపల్లి మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే కోరం కనకయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ఐదేళ్లుగా ప్రతీ పేదవారి సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గృహ నిర్మాణ శాఖామాత్యులు పొంగిలేటి శ్రీనివాసరెడ్డికి సభాముఖంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మొదటి విడతలో పేర్లు రానివారు నిరాశపడొద్దని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ విడతల వారీగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీరభద్రం, ఎంపీడీఓ గాంధీ, సీఐ తాటిపాముల సురేశ్, బోడు ఎస్సై శ్రీకాంత్, ఇల్లెందు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాణోత్ రాంబాబు, మండల అధ్యక్షుడు బూక్యా దేవానాయక్, సొసైటీ డైరెక్టర్ ఉల్లోజి ఉదయ్, మండల కాంగ్రెస్ నాయకులు ఈది గణేశ్, మోకాళ్ల పోషాలు, మూడ్ సంజయ్, ఇస్లావత్ రెడ్యానాయక్, బాణోత్ భద్రు, బోడా మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో భూ సమస్యలు పరిష్కారం

**ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి**



ప్రజాపక్షం/పెనుబల్లి: భూ భారతి చట్టం 2025 ద్వారా ఇక నుండి భూ సమస్యలు వుండవు అని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. మంగళవారం మండాలపాడు లో జరిగిన భూభారతి సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతం లో భూసమస్యల పరిష్కారం కోసం ఆఫీస్ లు చుట్టూ తిరిగిన మీకు పరిష్కారం లభించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న భూ భారతి చట్టం ద్వారా అనేక సమస్యలు పరిస్కారం దొరుకుతుందని తెలిపారు. భూ భారతి చట్టం తీసుకువచ్చిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి బట్టి, పొంగులేటి, తుమ్మల, ఇతర రాష్ట్ర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డిఓ రాజేంద్ర, తహశీల్దార్ యస్వి నారాయణ మూర్తి, ఆర్ఐ భాస్కర్, రెవిన్యూ అధికారులు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, పెనుబల్లి మండలం, మండాలపాడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# మణుగూరులో నిరుద్యోగులకు జాబ్‌మేళా నిర్వహించాలి

**హైదరాబాద్‌లో జిఎం కోఆర్డినేషన్ యస్‌డి మహబూబ్ సుభానికి ఆపరేటర్ల వినతి**



ప్రజాపక్షం/మణుగూరు: నిరుద్యోగుల ఉపాధి కొరకు మణుగూరులో సింగరేణి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించాలని, ఈపీ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ సింగరేణి భవన్ లో మంగళవారం జిఎం కోఆర్డినేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ యస్ డి మహబూబ్ సుభాని కి వినతి పత్రం అందజేసినట్లు గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్‌డి నాసర్ పాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఆధ్వర్యంలో గోదావరిఖని, వైరాలలో నిర్వహించిన జాబ్ మేళాతో అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి దొరికిందని భూ నిర్వాసితులకు, సింగరేణి డిపెండెంట్ లకు, స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా మణుగూరు లో కూడా జాబ్ మేళా నిర్వహించాలని గౌరవ సింగరేణి సిఎండి బలరాం స్పందించాలని కోరారు. అదేవిధంగా గోదావరిఖని, శ్రీరాంపూర్, రామకృష్ణాపూర్, భూపాలపల్లి ఇలా ఇతర సుదూర ప్రాంతాలకు చెందిన అనేక మంది ఆపరేటర్లు మణుగూరు ఏరియా ఓసి గనులలో పనిచేస్తున్నారని వారి కుటుంబాలు తల్లిదండ్రులు భార్య పిల్లలు అక్కడే స్థానికంగా ఉండటంతో వీరు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆయా ప్రాంతాల నుండి మణుగూరు తరచూ రాకపోకల కొనసాగించడంతో తప్పనిసరి పరిస్థితుల్లో విధులకు గైర్హాజరు కావాల్సి వస్తోందన్నారు. దీని ప్రభావం ఉత్పత్తిపై కూడా పడుతోందని వారి స్వగ్రామాలకు బదిలీ చేయాలని అనేక మంది యాజమాన్యానికి దరఖాస్తు కూడా చేసుకున్నారని, దీనికి పరిష్కారం మార్గంగా మణుగూరుకు చెందిన అనేకమంది డిపెండెంట్ లు ఇతర ప్రాంతాలలో పనిచేస్తున్నారని, ఇందులో అనేకమందికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తగు అర్హతలు ఉన్నవారు కూడా ఉన్నారనీ అనగా హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్నవారు కూడా ఉన్నారని, ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులను స్వీకరించి ఆపరేటర్లుగా వీరికి టిటిసి లో శిక్షణ ఇప్పించి మణుగూరు లోనే పోస్టింగ్ ఇవ్వడం ద్వారా ఆపరేటర్ల కొరత సమస్య పరిష్కారం అవుతుందన్నారు. వీరు, వారు కూడా తమ స్వ స్థలాలలో తమ తల్లిదండ్రులతో, భార్యాపిల్లలతో ఉండే అవకాశం కూడా ఉంటుందనీ తాము చేస్తున్న ఈ సూచన పట్ల సింగరేణి యాజమాన్యం సానుకూలంగా స్పందించారని కోరారు. అలాగే ఆపరేటర్ల సూటబుల్ జాబ్, ప్రమోషన్ పాలసీ అమలు తదితర సమస్యలపై కూడా యాజమాన్యం స్పందించి పరిశీలించాలని కోరారు.


# పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రత్యేక శ్రద్ధ




ప్రజాపక్షం/బూర్గంపాడు: తల్లిదండ్రులు బడి ఈడు పిల్లలను, బడి మానినేసిన పిల్లలను తిరిగి గిరిజన సంక్షేమ పాఠశాలల్లోనే చేర్పించి పిల్లల ఉజ్వల భవిష్యత్తును కాపాడే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ పిఎంఆర్‌సి విభాగం ఎసిఎంఓ రమేష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గొమ్మూరు గ్రామంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ ఆదేశాల మేరకు ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులతో కలిసి ఆయన ఇంటింటికి తిరిగి పిల్లల తల్లిదండ్రులను గ్రామస్తులను కలిసి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠవాలల వైపు దృష్టి మరలచకుండా పిల్లల భవిష్యత్తు బాగుపడాలంటే తప్పని సరిగా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో చేర్పించాలని, గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలల్లో చేర్పించే చిన్నారులకు ఉచితంగా వసతి సౌకర్యం, సమయానికి భోజనం, స్కూల్ యూనిఫామ్‌లు, బూట్లు, నోట్ బుక్స్ అందించి నిష్ణాతులైన ఉపాధ్యాయులతో చక్కటి విద్యా బోధనతో పాటు మంచి క్రమ శిక్షణతో పాటు పెద్దల పట్ల తల్లిదండ్రుల పట్ల పిల్లలు ఏ విధంగా మెలగాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే నేర్పించి పిల్లల భవిష్యత్తు బంగారు బాటలో నడిచే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. అందుకు తల్లిదండ్రులు తప్పని సరిగా గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలల్లోనే తప్పని సరిగా మీ పిల్లలను జాయిన్ చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, వర్కర్లు గ్రామస్తులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సాదాబైనామ భూములకు పాసు పుస్తకాలు వచ్చేనా..!

**-ఏళ్ల తరబడి రైతుల ఎదురు చూపు**
**-గత పాలనలో రెండుసార్లు దరఖాస్తు చేసుకున్నానిరుపయోగం**



ప్రజాపక్షం/కారేపల్లి: సింగరేణి మండలంలో పట్టాదారు పాస్ పుస్తకం అందక నిరాశతో ఎదురుచూస్తూ రైతు రుణం, రైతుబంధు, బ్యాంక్ లోన్లు వంటివి నష్టపోయారు. మొదట్లో బిఆర్ఎస్ ప్రభుత్వం సాదా బైనామాకు దరఖాస్తు చేసుకుంటే పరిష్కారం చూపి పాసు పుస్తకాలు అందిస్తామని ఆశ చూపిన చాలా మందికి నిరాసే మిగిలింది. సాదా బైనామా ద్వారా ఎందరో రైతులు మీ సేవ కేంద్రాలలో సమయం, వ్యవసాయ పనులు వదిలి క్యూలైన్‌లో నిలబడి పనులు వదులుకుని డబ్బు చెల్లించి సాదా బైనామా కోసం దరఖాస్తు చేసుకోగా మీ సేవ కేంద్రం వారికి సాదా బైనామా పేరిట క్రయ విక్రయాలు జరుపుకున్న రైతులకు భూ భారతి పేరుట తీసుకువస్తున్న ఆప్షన్‌తో నైనా రైతులకు పాసు పుస్తకాలు అందేనా అనే కోణంలో వెయ్యి కళ్ళతో రైతులు ఎదురుచూస్తున్నారు. భూ భారతి పేరిట తీసుకువస్తున్న చట్టం ఆప్షన్ ఆర్డీవోకు, తహసీల్దార్‌కు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతో పాటు చేసే రైతుల వివరాలు క్షుణ్ణంగా తెలుసుకోవడంతో పాటు వారికి సులభంగా పట్టా పుస్తకాలు అందజేయవచ్చని ప్రభుత్వ ఆలోచనలతో తీసుకు వస్తున్న భూ భారతి రెవెన్యూ సంస్థల పట్ల మేధావులు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రైతుల సంక్షేమం కోసం స్థానిక అధికారులైన తహసీల్దార్ ఆర్డీవోలతో రెవెన్యూ సిబ్బందితో గ్రామాలలో రైతులు ఆస్తులు ఉండి కొనుగోలు చేసిన విక్రయాలను ఎప్పటికప్పుడు సిబ్బంది ద్వారా తెలుసుకోవడంతో పాటు వారికి సులభంగా పట్టా పుస్తకాలు అందజేయవచ్చని ప్రభుత్వ ఆలోచనలతో తీసుకు వస్తున్న భూ భారతి రెవెన్యూ సంస్థల పట్ల మేధావులు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రైతుల సంక్షేమం కోసం స్థానిక అధికారులైన తహసీల్దార్ ఆర్డీవోలతో రెవెన్యూ సిబ్బందితో గ్రామాలలో రైతులు ఆస్తులు ఉండి కొనుగోలు చేసిన విక్రయాలను ఎప్పటికప్పుడు సిబ్బంది ద్వారా తెలుసుకొని సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అనువైన పద్ధతిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పాస్ పుస్తకాల ద్వారా అందుతాయని ఆశతో ఎదురుచూస్తున్నారు. మండలంలో చాలా మంది కాస్తులో ఉన్న రైతులు సాదా బైనామా కోసం ఎదురుచూస్తున్న వారికి ఈ సారైనా మోక్షం లభించేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

**ఏజెన్సీ ప్రాంతంలో ఈసారైనా గిరిజనేతర రైతులకు పట్టాలు అందుతాయా....**

సింగరేణి మండలంలో సింగరేణి టౌన్ తప్ప పూర్తిగా అన్ని గ్రామ పంచాయితీలు ఏజెన్సీ ప్రాంతంగా ఉంది చాలా మంది గిరిజనేతర రైతులు నివాసిస్తున్నారు. వారు 40 నుండి 50 సంవత్సరాల నుండి భూమిని సాగు చేస్తున్న వారి దగ్గర సరైన ఆధారాలు లేకపోవడంతో గత ప్రభుత్వంలో పట్టాలు కాలేదు. ఈసారైనా ఈ ప్రభుత్వంలో పట్టాలు అవుతాయో లేదో వేచి చూడాలి...

# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి




ప్రజాపక్షం/పినపాక: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలో పాండురంగాపురం, వెంకట్రావు పేట, చింతల బయ్యారం, మద్దెలగూడెం, చిన్న రాజుపేట, సింగిరెడ్డిపల్లి, మల్లారం, అమరవరం గ్రామ యూత్, మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మంగళవారం తల సేమియా సికిల్ సెల్ అనీమియా తో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మన్ కొప్పుల మురళి మాట్లాడుతూ మన ఏజెన్సీ ప్రాంతంలో చాలామంది తల సేమియా సికిల్ సెల్ అనీమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు సరైన సమయంలో రక్తం దొరకక ఇబ్బంది పడుతుండటంతో చిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మను ప్రసాదించడం ఒక్క రక్తదానంతోనే సాధ్యమని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో 40 మంది రక్తదానం చేశారని తెలిపారు. తల సేమియా, సికిల్ సెల్ అనీమియా తో బాధపడుతున్న చిరునరులు 15 రోజులకు ఒకసారి నెలకు ఒకసారి రక్తం ఎక్కించుకోవాల్సిన పరిస్థితి ఉందని ఉన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చిన్నారులను ఆదుకోవాలని కోరారు. అడగగానే స్పందించి రక్తదానం చేసిన రక్తదాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించి అనంతరం రక్తదాతలకు ప్రశంస పత్రాన్ని షీల్డ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ ఆదినారాయణ, లక్ష్మణ్, శ్రీకాంత్, సంతోష్, కిషోర్, రమేష్, మహేష్, అనిల్, రామకృష్ణ, ప్రమోద్, నాగరాజు, జంపయ్య, సాయి, రాజు, సాయిదీప్, నరేందర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు కంచెల హరీష్



ప్రజాపక్షం/జూలూరుపాడు: మండల పరిధిలోని గుండెపుడి గ్రామానికి చెందిన కంచెల హరీష్ నేటి యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. మండలంలోని యువకులకు ఏది అవసరం ఉన్న ముందుంటూ ఉంటున్నారు. సాయం ఉన్న వారికి సహాయంగా నిలుస్తూ, అనేక సేవా కార్యక్రమాలలో పాలు పంచుకొంటున్నారు. విద్యార్థులకు నోటి పుస్తకాలు, అదే విధంగా క్రీడాకారులకు క్రీడా సామాగ్రి, పేదలకు వైద్యం సేవలందించడంలో తన వంతు సహాయం చేస్తూ మండలంలో తనకైనా ప్రత్యేక ముద్ర వేసుకొని అందర్నీ మన్ననలు పొందుతున్నారు.

# సిఎస్‌పి కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి



ప్రజాపక్షం/కామేపల్లి: సిఎస్‌పి కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని సిఎస్‌సి కేంద్రాల తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కె సునీల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తాళ్లగూడెం, కామేపల్లి కేంద్రాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సేర్ప్ ద్వారా మహిళలకు ఉత్తమ సేవలను అందించేందుకు ప్రత్యేక కృషి చేసినట్లు తెలిపారు. ఎస్‌హెచ్‌జి వియల్ఈలను చైతన్య పరిచి వారి ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేలా కృషి చేస్తున్నాట్లు పేర్కొన్నారు. డిజిటల్ సేవలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి కేంద్రానికి వచ్చే వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించి మన్ననలు పొందాలని సూచించారు. మహిళా శక్తి ద్వారా మహిళలకు ఉత్తమ సర్వీసులను ఏర్పాటు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా మేనేజర్ సురేష్, ముచ్చర్ల నిర్వాహకులు సతీష్, తాళ్ళగూడెం సిఎస్‌సి విఎల్ఈ తెల్లబోయిన అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# సిమెంటు ఐరన్ షాపును ప్రారంభించిన ఎంఎల్‌ఏ జారే



ప్రజాపక్షం/ములకలపల్లి: ములకలపల్లి పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిమెంట్ ఐరన్ హార్డ్‌వే షాపుని అశ్వారావుపేట ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ హాజరై, ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక నిర్మాణాలు, గృహ అవసరాలకు కావాల్సిన అన్ని రకాల నాణ్యమైన సిమెంట్, స్టీల్, ఐరన్ ఉత్పత్తులు, హార్డ్‌వేర్ సామాగ్రిని ఒకే చోట అందుబాటులోకి తీసుకురావడం ఈ షాపు ప్రత్యేకత అని, కష్టమర్ల అవసరాలకు తగ్గట్టుగా విస్తృత శ్రేణి ఉత్పత్తులను అందించడమే కాకుండా, ఉత్తమ నాణ్యతతో కూడిన సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ సంస్థ ముందుకు సాగాలని సీఎన్ ట్రేడర్స్ యాజమాన్యని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చర్ల మండల సిపిఐ నూతన కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/భద్రాచలం : చర్ల మండల సిపిఐ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. మంగళవారం చర్లలో జరిగిన సిపిఐ 20వ మహాసభలో ఈ ఎన్నిక చోటు చేసుకుంది. మండల కార్యదర్శిగా నూపా పోతయ్య, సహాయ కార్యదర్శులుగా కోటి ముత్యాల రావు, చల్లా లక్ష్మీ నారాయణ ఎన్నికయ్యారు. అదేవిధంగా 19 మందితో కార్యవర్గ, 55 మందితో మండల కమిటీ ఎంపికైంది. ఈ సందర్భంగా కార్యదర్శి, సహాయ కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామగ్రామాన పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

# ఘనంగా బాలకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు



ప్రజాపక్షం/సత్తుపల్లి: నటసింహం, పద్మ భూషణ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హిందూపూరం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు పట్టణంలోని రింగ్ సెంటర్ నందు నందమూరి యువసేన ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకి ముఖ్య అతిదిగా మాజీ పుర చైర్మన్ కూసంపూడి మహేష్ హాజరై కేక్ కట్ చేసి నందమూరి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాణాసంచా కాల్చి సంబురాలు చేశారు. ఈ కార్యక్రమంలో మట్టా ప్రసాద్, మానస నాని, కొత్తూరు కోటేశ్వరరావు, వల్లభనేని పవన్, బాల పుల్లయ్య, వెదుళ్ళ నాగు, రామిశెట్టి కృష్ణ, చాంద్ పాషా, పర్వతనేని వేణు,మిద్దే శ్రీను, గాదే సురేష్, అద్దంకి అనిల్,బాబు,నడ్డి ఆమదరావు, జిన్ని తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాపక్షం కథనాలతో కొలిక్కొచ్చిన

# గంధం టవర్ డ్రైనేజీ సమస్య..!




**-డ్రైనేజీ నిర్మాణానికి రూ.30లక్షల నిధులు కేటాయింపు**
**-ప్రజాపక్షం కథనాలకు పలువురు అభినందనలు**




**ప్రజాపక్షం/వైరా:** ప్రజాపక్షం దినపత్రికలో రోడ్లపై దుర్వాసనలు వస్తున్న విషయంపై కథనాలను ప్రచురించడం జరిగింది. గంధం టవర్స్ మురికినీరు సంగతేంటి. మురికినీటి సమస్యకు ముగింపు లేదా, గంధం టవర్ మురికి నీటి పరిస్థితి ఏంటి? ఇలా పలు కథనాలను ప్రజాపక్షం దినపత్రికలో ప్రచురించడం జరిగింది. దీంతో స్పందించిన ఎమ్మెల్యే అధికారులు రూ.30లక్షల నిధులను డ్రైనేజీ నిర్మాణానికి కేటాయించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న గంధం టవర్స్‌లో డ్రైనేజీకి సౌకర్యం లేకుండా అపార్ట్‌మెంట్ నిర్మాణం చేపట్టారు. దీంతో ఆ అపార్ట్‌మెంట్‌లోని 40 ప్లాట్‌లోని నీరు రోడ్లపై ప్రవహించడంతో వాహనదారులు అటు చుట్టుప్రక్కల ప్రజలు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ దుర్వాసనలపై ప్రజాపక్షం దినపత్రిక వరుస కథనాలు అధికారుల్లో కదలికను తెప్పించాయి. ఇటీవల వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో, మున్సిపాల్ అధికారులతో కలిసి గంధం టవర్ వద్ద రోడ్డుపై ప్రవహించే బురద దుర్వాసన నీటిని పరిశీలించారు. సమస్యను అధికారులకు వివరించి వెంటనే పరిష్కరించాలని తెలిపారు. దీంతో స్పందించిన అదనపు కలెక్టర్ వెంటనే నిధులు రూ.30లక్షలు మంజూరు చేసి డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని ఆదేశించింది. అప్పటికే పలుదఫాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు రోడ్లపై నీరు రాకుండా బ్యాంకర్లతో బయటకు లాగించి పంపించారు. ఇప్పుడు డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు కావడం పట్ల ప్రజాపక్షం కథనాలను పలువురు అభినందిస్తున్నారు.



# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్**




**ప్రజాపక్షం/ నేలకొండపల్లి :** కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో చేపట్టిన మావోయిస్టు ఏరివేత కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్ తెలిపారు. మంగళవారం సిపిఐ, సిపిఎం, సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ పార్టీల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో అమాయకులైన గిరిజనులను పొట్టనపెట్టుకోవడం సరికాదని ఆయన తెలిపారు. వారితో చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించాలని ఆయన కోరారు. అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశం శాంతిని కోరుకునే దేశమని మావోయిస్టులు చర్చలకు సానుకూలంగా ఉన్న ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేకపోవడం శోచనీయమన్నారు. శాంతి చర్చలకు సానుకూల వాతావరణం ఏర్పడడానికి ముందుగా కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటన చేయాలని ఆపరేషన్ కగార్‌లో చనిపోయే వారు ఈ దేశ పౌరులు, ఆదివాసీ బిడ్డలని ఆయన అన్నారు. ఏ సమస్య అయిన శాంతి చర్చలతో ముగుస్తుందన్నారు. ఆపరేషన్ కగార్ రాజ్యాంగ వ్యతిరేకమని రాజ్యాంగ బద్ధంగా నడుచుకునే ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని గౌరవించి విప్లవకారులతో చర్చలు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కెవి రెడ్డి, మాస్‌లైన్ పాలేరు నియోజక వర్గ నాయకులు పి. రాందాస్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కౌన్సిల్ సభ్యులు నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పి. అశోక్, సిపిఐ నాయకులు ప్రసాద్, అయోధ్య, సలాం, రావెళ్ల కృష్ణ, వల్లాల కృష్ణ, మల్లయ్య, సిపిఎం నాయకులు తిరుపతిరావు, నాగేశ్వరరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మమాట... అంగన్‌వాడీ బాట

**-అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన సిడిపివో పద్మశ్రీ**




**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** రామవరం సెక్టార్ పరిధిలో రామవరం 4 సెంటర్‌లో అంగన్‌వాడీ, అమ్మఒడి.. బడిబాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపివో పద్మశ్రీ, సూపర్‌వైజర్ పార్వతి లు విచ్చేసి వీధి పిల్లలతో ఓల్డ్ పోలీస్ స్టేషన్ ఏరియా నెహ్రూ బస్తీలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఈనెల 10 నుంచి 17 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అంగన్‌వాడీ పిల్లలకు విద్య మొదటి అడుగు అని ఆట పాటలతో పాటు ఇంగ్లీష్, తెలుగు రైమ్స్, కథలు, పాటలు, సృజనాత్మక కార్యక్రమాలు, చదవడానికి, రాయడానికి కావాల్సిన నైపుణ్యాలపై ప్రత్యేక శ్రద్ధవహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుతున్న సౌకర్యాలు పిల్లల తల్లిదండ్రులకు వివరించాలని, కిషోర బాలికలకు పల్లిచిక్కితో పాటు కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామవరం సూపర్‌వైజర్ పార్వతి, అంగన్‌వాడీ టీచర్ రాధిక, నాగమణి, జ్యోతి, మంగతాయి, మంజు, హెల్పర్లు నిర్మల, భవాని, వరలక్ష్మి, పిల్లలు, కిషోర బాలికల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## 27తేదీ నుండి పుణ్యక్షేత్రాలకు బస్ సర్వీస్ సౌకర్యం



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** ఈనెల 27 నుండి సత్తుపల్లి డిపో నుండి ఆంధ్రాలోని పుణ్యక్షేత్రాలకు బస్ సర్వీస్ సౌకర్యం కల్పిస్తున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం అశ్వారావుపేట బస్టాండ్‌లో జరిగిన కార్యక్రమంలో సర్వీస్‌కు చెందిన ప్రచార కరపత్రాలను సిఐ పింగళి నాగరాజుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సత్తుపల్లి నుండి 5 పుణ్యక్షేత్రాలకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక డీలక్స్ బస్సును నడుపుతున్నట్లు తెలిపారు. ఈ బస్ సర్వీస్ ఈ నెల 27 శుక్రవారం తెల్లవారుజామున 4గంటలకు సత్తుపల్లి నుండి బయలుదేరి ఐదు పుణ్యక్షేత్రాలను దర్శింపచేసుకుని అదేరోజు రాత్రి 10గంటలకు తిరిగి సత్తుపల్లి చేరుకుంటుందని తెలిపారు. ఆంధ్రాలోని ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలంలోని మద్ది ఆంజనేయస్వామి ఆలయం, ద్రాక్షారామం భీమేశ్వర స్వామి ఆలయం, కోనసీమ తిరుపతిగా పేరొందని వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంతో పాటు పెనుగొండలోని కన్యకా పరమేశ్వర మాత ఆలయం, చిన్నతిరుపతిగా పేరొందిన ద్వారక తిరుమల పుణ్యక్షేత్రాలను దర్శింపచేయనున్నట్లు, బస్సు చార్జి పెద్దలకు రూ.1000, పిల్లలకు రూ.500 నిర్ణయించినట్లు, ఈ అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ ఆనందరావు, కంట్రోలర్ ఎన్‌విఎస్ రావు, రిటైర్డ్ డ్రైవర్ కేవిరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎటువంటి అభ్యంతరాలు లేకుండా మార్పులు చేయాలి






**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** నూతనంగా ఏర్పడిన అశ్వారావుపేట మున్సిపాల్టీలో ప్రజలకు ఎటువంటి అభ్యంతరాలు లేకుండా మార్పులు, చేర్పులు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం అశ్వారావుపేట మున్సిపాల్టీ కార్యాలయం నందు విధుల్లో ఉన్న సెక్రటరీకి వినతిపత్రాన్ని అందచేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ డివిజన్ నిర్మాణాల్లో ఉన్న తప్పు తడకలు సరిచేసి భవిష్యత్‌లో ప్రజలకు ఎటువంటి అభ్యంతరాలు లేకుండా మార్పులు చేయాలని, ముఖ్యంగా పేరాయిగూడెం పంచాయతీ మున్సిపాల్టీగా ఏర్పడి అశ్వారావుపేటలో కలిసినందున అక్కడ ఏర్పడిన డివిజన్‌ల్లో నిర్మాణాల గందరగోళం ఉందని తెలిపారు. మున్సిపాల్టీ వ్యాప్తంగా ఎక్కడ ఏ అవకతవకలు ఉన్నా సరిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మున్సిపాల్టీ నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా ప్రతినిధి యూఎస్ ప్రకాశ్‌రావు, టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 20న నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శుల ప్రమాణ స్వీకారం..!



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** సుదీర్ఘ కాలం పాటు తిరుమలాయపాలెం మండలంలో ప్రెస్ క్లబ్ ఏర్పడడానికి ఎన్నో అవంతరాలు, అడ్డంకులు ఏర్పడ్డాయి. సుమారు 20 సంవత్సరాల క్రితం ఒకసారి తిరుమలాయపాలెం ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక అందరి అధికారులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగింది. అప్పటి మండల అధ్యక్షులుగా ఏలూరి ఆనందరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అప్పటి నుండి ఇంతవరకు ప్రెస్ క్లబ్ ఎన్నిక జరగలేదు. జూన్ 8న 24మంది సభ్యులతో అధ్యక్షులుగా పసలాది సత్యనారాయణను ఎన్నుకోగా పప్పుల శ్రీనివాసరావును కార్యదర్శిగా ఎన్నుకున్నారు. పిండిప్రోలు గ్రామంలో కేశ్వాపురం రోడ్డులోని అనూష గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో జూన్ 20న శుక్రవారం ఉదయం 11.30గంటలకు అధ్యక్ష, కార్యదర్శుల ప్రమాణ స్వీకారం నిర్వహించేందుకు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మంగళవారం ప్రెస్ క్లబ్ కోర్ కమిటీ అధ్యక్షులు మేకల నాగరాజు (ప్రజాపక్షం రిపోర్టర్) అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో కీలక ప్రెస్ క్లబ్ కమిటీ నిర్వహణ కార్యక్రమాలను ప్రస్తావించారు. ప్రమాణ స్వీకరానికి ముఖ్య ఆహ్వానితులుగా పాలేరు శాసనసభ్యులు, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, మండల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులను ఆహ్వానిస్తున్నట్లు కోర్ కమిటీ తెలిపింది.

## బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను అధికమించాలి



**ప్రజాపక్షం/ఇల్లెందు:** నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణ రోజువారీ లక్ష్యాలను అధికమించాలని సింగరేణి డైరెక్టర్(ప్రాజెక్టు, ప్లానింగ్) కె.వెంకటేశ్వర్లు, జీఎం(నాణ్యత) కనకయ్య సూచించారు. ఏరియాలోని జేకే5ఉపరితలగని, నూతన జేకే బొగ్గుగనుల ప్రాజెక్టుకు సంబంధిత స్థలాలను మంగళవారం పర్యటించి పరిశీలించారు. ఈమేరకు జేకే ఉపరితలగని పనిస్థలాలను సందర్శించి సంబంధిత వివరాలను ఎస్ఓటూ జీ.ఎం. రామస్వామిని అడిగి తెలుసుకున్నారు. ఉత్పత్తికి, రవాణకు ఎటువంటి ఆటంకములు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, బొగ్గు నాణ్యత సామర్థ్యం పెంచి జి.13బొగ్గు ఉత్పత్తి అయ్యేలా చూడాలని, ఉపరితలగనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు, రక్షణతో కూడిన ఉత్పత్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేకే బొగ్గుగని పీ.ఓ. ఎ.కృష్ణమోహన్‌రావు, కోయగూడెం ఉపరితలగని పీ.ఓ.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# నూరేళ్ల ఉత్సాహంతో మరిన్ని పోరాటాలు నిర్వహిద్దాం

- ఇకనైనా ఆపరేషన్ కగార్ నరమేధాన్ని ఆపండి
- స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి
- ఏజెన్సీలో పెస చట్టాన్ని అమలు చేయాలి
- సిపిఐ నేతలు బాగం, సాబీర్ పాషా







**ప్రజాపక్షం/భద్రాచలం/చర్ల :** నాటి నుండి నేటి వరకు ఎర్రజెండానే పేదలకు అండగా ఉందని,ఉంటుందని, నూరేళ్ల ఉత్సాహంతో మరిన్ని సమరశీల పోరాటాలు నిర్వహిద్దామని భారతకమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. చర్ల మండల సిపిఐ 20వ మహాసభ సంతపాకల ప్రాంగణంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అరుణ పతాకాన్ని సీనియర్ నాయకులు నూపా తిరుపతిరావు ఎగరవేయగా, మహాసభ అమరులకు నివాళ్లర్పించింది. అనంతరం భాగం మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, పీడిత ప్రజల విముక్తి కోసం ఎర్రజెండా వందేళ్లుగా అలుపెరగని పోరాటాలు సాగిస్తుందని, ఇందే స్ఫూర్తితో మరింత ముందుకు సాగుదామన్నారు. ప్రపంచ మొత్తం నేడు ఎర్రజెండా వైపు చూస్తోందని, రాబోయే రోజులన్నీ మనవే అన్నారు. అటవీహక్కుల చట్టం, ఉపాధి హామీ చట్టం కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ఫలితంగానే వచ్చాయని, నేటికి కూడా అనేక ఎకరాల్లో ఉన్న పోడుభూములకు పట్టాలివ్వలేదని, ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యార్థులు చదువుకునేందుకు కులధృవీకణ పత్రాలు మంజూరీ చేయాలని, చిన్నతరహా సాగునీటి ప్రాజెక్టులకు మరమ్మత్తులు చేసి రైతాంగానికి రెండు పంటలకూ సాగునీరందించాలన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో ప్రధాని నరేంద్రమోడి, కేంద్ర హోంశాఖామంత్రి అమీత్‌షాలు నరమేధాన్ని చేస్తున్నారని, మావోయిస్టులు లేకుండా చేస్తే అడవుల్లోని విలువైన ఖనిజ సంపదను కారుచౌకగా దోచుకుని కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేయవచ్చనే కుట్రను బిజెపి ప్రభుత్వం చేస్తోందని ఆరోపించారు. వెంటనే ఆపరేషన్ కగార్‌ను నిలుపుదల చేసి మావోయిస్టులతో శాంతి చర్చలకు జరిపించాలని డిమాండ్ చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధం ఏర్పడినప్పుడు పొరుగున్న శత్రుదేశంలో శాంతిచర్చలు జరిపిన కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో ఎందుకు జరపడం లేదని ప్రశ్నించారు. వచ్చే ఏడాది మార్చి నెలాఖరు నాటికి మావోయిస్టులు లేకుండా చేస్తామని అవుల్లో రక్తపుటేరులు పారిస్తున్నారని, మావోయిస్టుల పేరిట ఆదివాసీలను హింసిస్తూ వారి మాన ప్రాణాలకు రక్షణ లేకుండా చేస్తూ కాల్చి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మావోయిస్టు పార్టీతో శాంతిచర్చలు జరపాలని కోరారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు అంతా సిద్ధంగా ఉండాలని, గ్రామగ్రామాన కమ్యూనిస్టు పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లి సిపిఐ ప్రాతినిధ్యం ఉండేలా ఇప్పట్నుండే ప్రణాళికలు రచించాలన్నారు. చట్ట సభల్లో ప్రజాప్రతినిధులుగా కమ్యూనిస్టులు ఉంటే ధైర్యంగాప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తారని, నేడు అసెంబ్లీలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు ఉండటంతో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారన్నారు. స్థానిక సంస్థలు వస్తున్నందున గ్రామాల్లోకి గంటనక్కలు వస్తుంటాయని, ఆశలు చూపి, మనస్సులు మార్చి, ఓట్లు దండుకోవడానికి ప్రయత్నిస్తారని, అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సిపిఐ సత్తా చాటేందుకు ఈ ఏడాది డిసెంబర్ 26న కొత్తగూడెం కేంద్రంగా 5 లక్షల మందితో భారీ రాష్ట్ర మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక సమస్యలను పరిష్కరించాలని, వలస ఆదివాసీ పిల్లలకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరీ చేయాలని, ఏజెన్సీలో తాగుసాగు నీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు అంశాలపై తీర్మాణం ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో నూపా పోతయ్య, పాలంచ రామారావు, పాలెం సత్యనారాయణ, నానిపల్లి భద్రం, కణితి మంగమ్మ, ఉప్పులూరి నాగరాజు, గుంజి మాల్యాద్రి, పొడియం ఆదిలక్ష్మి, కాకర్ల అనసూయ, కోడిరెక్కల రాజారావు, ఆంద్రు వామనరావు, చల్లా లక్ష్మినారాయణ, కోటి ముత్యాలరావు, ఉప్పులూరి వెంకట నర్సమ్మ, కల్లూరి సీతారాములు, కట్టం నాగేశ్వరరావు, కట్టం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు.. పేదల పాలిట వరం

**అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్**



**ప్రజాపక్షం/పినపాకః** ఇందిరమ్మ ఇళ్ళు పేదల పాలిట వరం లాంటివని అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్ అన్నారు. మంగళవారం పినపాక మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల పైలట్ ప్రాజెక్ట్ విలేజ్ అయిన భూపాలపట్నం గ్రామపంచాయితీ నందు వివిధ స్థాయిలలో నిర్మించబడుతున్న ఇందిరమ్మ ఇండ్లను హౌసింగ్ పీడీ శంకర్ తో కలిసి పరిశీలించినారు. లబ్దిదారులతో మాట్లాడి త్వరితగతిన ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వ నిబంధనల మేరకు 400 చ.అడుగులకు తగ్గకుండా 600 చ.అడుగులకు పెరగకుండా నిర్మాణం చేపట్టాలన్నారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మాణం పూర్తి చేసుకోని ప్రారంభోత్సవానికి సిద్దంగా వున్న ఇందిరమ్మ మోడల్ ఇంటిని పరిశీలించి చాలా బాగా నిర్మించారని కితాబు ఇచ్చారు. ఇల్లు నిర్మించుకునే లబ్దిదారులు అందరూ మోడల్ హౌజ్ ని సందర్శించి ప్రభుత్వం అందించే సొమ్ముతో ఇల్లు ఎలా పూర్తి చేసుకోవాలో తెలుసుకొని ఆర్థికంగా అదనపు భారం పడకుండా ఇల్లు పూర్తి చేసుకోవాలని ఇందిరమ్మ ఇల్లు మంజూరు పొందటం పేదలకు ఒక వరం వంటిదని ఇటువంటి అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో సునీల్ కుమార్, కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ వినిత, కార్యదర్శులు చంద్రకుమార్, అశోక్, ఉమామహేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సత్యనారాయణకు నివాళి

**ప్రజాపక్షం/కారేపల్లి:** తెలుగుదేశం పార్టీ నాయకులు కోటా చారి తండ్రి సత్యనారాయణ చారి గత 10 రోజుల క్రితం మృతి చెందారు. కాగ మంగళవారం సత్యనారాయణ చారి దశ దిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, దేగల ఉపేందర్, తొగార శ్రీను, మాజీ సర్పంచ్ మోహన్ కృష్ణ,పాల్గొన్నారు.

**దివ్యాంగుల సహాయ ఉపకరణాల కోసం**

## దరఖాస్తులు చేసుకోండి

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** దివ్యాంగుల సహాయ ఉపకరణాల కోసం అన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనిన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిట్రో మోటార్ వాహనాలు 51,బ్యాటరీ వీల్ చైర్లు 15, మొబైల్ బిజినెస్ బ్యాటరీ వీల్ చైర్లు 20, బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో 1, హైబ్రీడ్ వీల్ చైర్‌లు 5, లాప్టాప్స్ 23, టాబ్స్ 13, 5జి స్మార్ట్ ఫోన్లు 3, ట్రైసైకిళ్లు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు కొరకు ఆన్‌లైన్ చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాల ఉకోసం 6301981960,8331006010 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## రేపు దిశ సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఐడిఓసి కార్యాలయంలో గురువారం దిశ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపి బలరాం నాయక్, జిల్లాకు చెందిన శాసన మండలి, శాసనసభ సభ్యులు, దిశా కమిటి సభ్యులు, అన్నిశాఖల అధికారులు పాల్గొంటారన్నారు. ఆయాశాఖల అధికారులు సంబంధిత నివేదికలతో హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

## చట్ట ప్రకారం భూసమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి



**ప్రజాపక్షం/చింతకాని :** నూతన భూభారతి ద్వారా భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్త శుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం చింతకాని మండలం వందనం గ్రామంలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ రెవెనూయ సదస్సులో నిర్వహిస్తున్న రిజిష్టర్లను పరిశీలించి ఎటువంటి భూసమస్యలు అధికంగా వస్తున్నాయి వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్‌ఎస్‌ఆర్ సమస్యలను విస్తీర్ణం ఉంటే సర్వే చేసి పరిష్కరించాలన్నారు. ప్రతి భూ సమస్యకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుం దన్నారు. భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సర్వే వేగవంతంగా చేసేందుకు ప్రైవేటు సర్వేర్లకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కూరపాటిఅనంతరాజు, పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్‌లైన్ లీక్ మరమ్మతులు



**ప్రజాపక్షం/వైరాః** వైరా రింగు రోడ్డు వద్ద మిషన్ భగీరథ పైప్‌లీకులతో వృధాగా నీరుపోతున్న కథనాన్ని ప్రజాపక్షం దినపత్రికలో ప్రచురించడం జరిగింది. ఈ కథనంతో స్పందించిన మిషన్ భగీరథ అధికారులు మంగళవారం వైరా రింగు రోడ్డు వద్ద మిషన్ భీరథ పైప్‌లైన్ లీకు బురదమయంగా మారిన ప్రాంతంలో జేసిబి సహాయంతో తవ్వి మరమ్మత్తులు చేపట్టారు. ఇటీవల రింగు రోడ్డు వద్ద తరచుగా మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకులవుతున్నాయి. ప్రజాపక్షం దినపత్రిక లీకులపై అధికారులు మౌనం ఎలా, లీకు అవుతున్న రింగు రోడ్డు వద్ద కనిపించడం లేదా అనే విషయాన్ని క్షుణ్ణంగా వివరించడం జరిగింది. దీంతో స్పందించిన అధికారులు మరమ్మత్తులు చేపట్టారు.

## మా భూములకు హద్దులు ఏర్పాటు చేయాలని రైతుల వినతి

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని భీమవరం గ్రామ రెవెన్యూ పరిధిలో గల 193 సర్వే నెంబర్‌లో ఉన్న తమ భూములకు సరిహద్దులు ఏర్పాటు చేయాలని కాచవరం రైతు సదస్సులో రైతులు మంగళవారం తహశీల్దార్ ఉషాశారదకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమవరం గ్రామానికి చెందిన శీలం వెంకటేశ్వరరెడ్డి, శీలం భూషన్‌రెడ్డి అనే ఇద్దరు మా భూముల గట్టు రాళ్లు పికి వేసి తమ భూములకు ఫెన్సింగ్ రాళ్లు ఏర్పాటు చేశారని, ఈ విషయంపై విచారణ చేపట్టి సర్వే చేయించి ఫెన్సింగ్ రాళ్లను తొలగించి మా భూములకు హద్దులు ఏర్పాటు చేసి మాకు న్యాయం చేయాలని బాధిత రైతులు తల్లపురెడ్డి సీతారామిరెడ్డి, తలపురెడ్డి వెంకటరెడ్డి, సామినేని శ్రీనివాసరావు, తలపురెడ్డి ప్రసన్నరెడ్డి, శీలం వెంకటజ్యోతి తదితరులు కోరారు. కొందరు రైతులు గట్టు రాళ్లు పికి మా భూములను దౌర్జన్యంగా కలుపుకున్నారని, ఈ విషయమై మండల ప్రజావాణిలో దరఖాస్తులు ఇచ్చినా అధికారులు పట్టించుకోవటం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ విషయంపై విచారణ చేపట్టిన పెన్సింగ్ రాళ్లను తొలగించి మాభూములకు సరిహద్దులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

## కాంగ్రెస్ కమిటీలో వైరా ప్రముఖస్థానం

**పిసిసి ప్రధాన కార్యదర్శిగా నూతి సత్యనారాయణ**

**జనరల్ సెక్రటరీగా కట్ల రంగారావు**

**కాంగ్రేస్ శ్రేణులు సంబరాలు**





**ప్రజాపక్షం/వైరాః** తెలంగాణ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కమిటీలో వైరాకి ప్రముఖ స్థానం కల్పించింది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కమిటీలో ప్రముఖంగా బిసి వర్గానికి ఇద్దరు వ్యక్తులకు ఇచ్చి పెద్ద పీఠ వేసింది.జనరల్ సెక్రటరీగా కట్ల రంగారావు ప్రధాన కార్యదర్శిగా నూతి సత్యనారాయణ నియమించింది. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం కట్ల రంగారావు నివాసం, నూతి సత్నారాయణ నివాసం వద్ద కాంగ్రెస్ శ్రేణులతో ఉత్సాహభరితంగా కనిపించింది. కాంగ్రెస్ శ్రేణులు వారిద్దరిని శాలువాలతో సన్మానించి స్వీట్లు పంచారు. స్థానిక రింగు రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# పిసిసి ప్రధాన కార్యదర్శిగా నూతి సత్యనారాయణ

**-భట్టివిక్రమార్క బాటలో నడిచిన నూతి సత్యనారాయణ**
**-ఉద్యోగం వదిలి రాజకీయాల్లోకి..**
**- నియామకం పట్ల హర్షం**



**ప్రజాపక్షం/వైరాః** వైరాకి చెందిన సీనియర్ కాంగ్రేస్ నాయకుడు నూతి సత్యనారాయణ కాంగ్రేస్ పార్టీ పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఈ సందర్భంగా వైరాలోని పలువురు కాంగ్రేస్ నేతలు నూతి సత్యనారాయణ నివాసానికి వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగానూతి సత్యనారాయణ పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులు కావడం పట్ల ప్రజాపక్షంతో తన అనుభవాలను పంచుకున్నారు. నూతి సత్యనారాయణ 1984 సంవత్సరంలో బికామ్ పూర్తి చేశాడు. సత్యనారాయణ కుటుంబం పూర్తిగా కాంగ్రేస్ పార్టీ నేపద్యం కలిగిన కుటుంబం, సత్యనారాయణకు అసిస్టెంట్ అకౌంటెంట్‌గా తమిళనాడులో ఉద్యోగం వచ్చినప్పటికి ఆ ఉద్యోగాన్ని వదిలేసి పూర్తిగా రాజకీయాల్లో వారికంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని ఇప్పటి జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నూతి సత్యనారాయణ మల్లు భట్టివిక్రమార్కతో కలిసి రాజకీయాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. అదే సమయంలో సీనియర్ కాంగ్రేస్ నాయకుడు మేకా సైదులు యాక్సిడెంట్‌తో చనిపోయారు. ఆయన పేరు మీద మిత్రమండలి అని దానిని ఏర్పాటు చేసి దాంతో కార్యక్రమాలను ప్రారంభించారు. 1986లో సొసైటీ ఎలక్షన్స్ జరుగుతున్న నేపద్యంలో ప్రత్యేక ప్యానల్‌ను ఎన్నికల బరిలో నిలిపారు. కొద్దిరోజుల తర్వాత ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అప్పట్లో పిసిసి మెంబర్ అయ్యారు. అప్పటి నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లో నూతి సత్యనారాయణ కాంగ్రేస్ పార్టీలో నేతగా ఉన్నారు. కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడిగా స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సమయంలో బాధ్యతలు నిర్వహించారు. పిసిసి అధ్యక్షుడిగా ఉత్తంకుమార్‌రెడ్డి ఉన్న సమయంలో స్టేట్ బిసి సెల్ సెక్రటరీగా నిర్వహించారు. రేవంత్‌రెడ్డి పిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు. మరల ఇప్పుడు పిసిసి ప్రధాన కార్యదర్శిగా నూతి సత్యనారాయణ నియమితులయ్యారు.

**భట్టివిక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు...**



పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నూతి సత్యనారాయణ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పిసిసి కార్యదర్శి ముఖేష్‌గౌడ్‌తో పాటు పలువురికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భట్టివిక్రమార్క సారథ్యంలో కాంగ్రేస్ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ పార్టీని ముందుకు నడిపించేందుకు కృషి చేస్తానని నూతి సత్యనారాయణ తెలిపారు.

# పిసిసి జనరల్ సెక్రటరీగా కట్ల రంగారావు

**-విధేయతకు పట్టం కట్టిన పార్టీ**
**-రేణుకాచౌదరికి అత్యంత సన్నిహితుడు కట్ల**
**-పలువురు అభినందనలు**



**ప్రజాపక్షం/వైరాః** వైరాకు చెందిన సీనియర్ కాంగ్రేస్ నాయకుడు పార్టీనే నమ్ముకున్న నేతగా పేరు తెచ్చుకున్న కట్ల రంగారావు పిసిసి జనరల్ సెక్రటరీగా కాంగ్రేస్ పార్టీ ప్రకటించింది. కట్ల రంగారావు నియామకం పట్ల పలువురు మంగళవారం ఉదయం ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచారు. ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకాచౌదరికి అత్యంత సన్నిహితులుగా ఉన్న కట్ల రంగారావు కాంగ్రేస్ పార్టీలో చిన్నతనం నుంచే పార్టీని నమ్ముకొని తన పార్టీయే తనకు దైవంగా భావించాడు. పొంగులేటి సుధాకర్‌రెడ్డితో కాంగ్రేస్ప ఆర్టీలో ఉన్న కట్ల రంగారావు పొంగులేటి సుధాకర్‌రెడ్డి కాంగ్రేస్ పార్టీని వీడిన కట్ల రంగారావు పార్టీని వీడకుండా మా రక్తం కాంగ్రేస్ రక్తం మా ప్రాణం కాంగ్రేస్‌లోనే పోవాలని కాంగ్రేస్ పార్టీలోనే ఉండి 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో కాంగ్రేస్ పార్టీ తరపున ఎన్నో పోరాటాలు చేశారు.అ లాంటి కట్ల రంగారావును గుర్తించిన కాంగ్రేస్ పార్టీ పెద్ద పీఠ వేయడంతో వైరాలో ఆయన అనుచరులు టపాసులు పేల్చి సంబరాలు చేశారు. బిఏ పూర్తి చేసిన కట్ల రంగారావు వైరా మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడిగా, స్టేట్ యూత్ కాంగ్రేస్ కమిటీ చైర్మన్, జిల్లా టెలికాం అడ్వైజరీ మెంబర్, వైరా మండల వైస్ ఎంపిపిగా, జిల్లా కాంగ్రేస్ సెక్రటరీగా, నేషనల్ జూట్ బోర్డ్ మెంబర్, ఖమ్మం లోక్‌సభ టాస్క్‌ఫోర్స్ మెంబర్, ముషీరాబాద్ కోఆర్డినేటర్‌గా, టిపిసిసి సెక్రటరీగా కట్ల రంగారావు బాధ్యతలు నిర్వహించారు.



**జనరల్ సెక్రటరీ నియమించడం పట్ల కృతజ్ఞతలు...**

కట్ల రంగారావును పిసిసి జనరల్ సెక్రటరీగా నియమించడం పట్ల రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకాచౌదరికి రంగారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన రేణుకాచౌదరితో పాటు రాంష్ట్ర కాంగ్రేస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పిసిసి కార్యదర్శి ముఖేష్‌గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రేస్ పెద్దలకు కట్ల రంగారావు కృతజ్ఞతలు తెలిపారు.

# వైరా మున్సిపాలిటీలో డ్రైనేజీలపై ప్రత్యేక ఫోకస్

**-డ్రైనేజీలో షిల్ట్ తొలగిస్తున్న మున్సిపాల్ సిబ్బంది**
**-డ్రైనేజీలను పూడ్చకండి : కమీషనర్ చింతా వేణు**






**ప్రజాపక్షం/వైరాః** వైరా మున్సిపాలిటీలో డ్రైనేజీలపై ప్రత్యేక దృష్టి సారించిన మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు తన సిబ్బందితో కలిసి మున్సిపాలిటీలోని మెయిన్ రోడ్డు వెంబడి ఉన్న డ్రైనేజీలపై ప్రత్యేకంగా క్లీనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపాల్ అధికారులతో డ్రైనేజీల వద్దకు వెళ్లి సిబ్బందికి సూచన చేస్తూ కమీషనర్ చింతా వేణు డ్రైనేజీలను శుభ్రం చేయిస్తున్నారు. శాంతినగర్ వద్ద ఎన్నో సంవత్సరాల నుండి పేరుకుపోయిన డ్రైనేజీను ప్రత్యేకంగా జేసిబి సాయంతో షిల్ట్ తీసి శుభ్రపరిచే విధంగా పనులు చేపట్టారు. అదేవిధంగా మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో డ్రైన్‌లు శుభ్రం చేసేందుకు ప్రతిరోజు సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా చింతా వేణు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఆదేశాలతో డ్రైనేజీల సిల్ట్ తీసివేతపై ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. డ్రైనేజీ నీరు ఎక్కడ ఆగిపోయే విధంగా మట్టి పోయవద్దని ప్రజలు దీనికి సహకరించాలని అన్నారు. డ్రైనేజీలు ఎక్కడ ఆగకుండా నీరు వెళితే ఎలాంటి ఇబ్బంది ఉండదని దుర్వాసన రావని ప్రజలు గమనించాలన్నారు. ఇంటి ముందల డ్రైనేజీలను పూర్తిగా కొంతమంది మూసివేస్తున్నారని అలా మూసివేయవద్దని అలా మూగిసే వేయడం వలన నీరు నిల్వ ఉండి దుర్వాసన వస్తున్నాయని సూచించారు. ఎప్పటికప్పుడు డ్రైనేజీ వ్యవస్థ గురించి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, అదనపు కలెక్టర్ శ్రీజ వివరాలు తెలుసుకుంటున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ ఏఈ శ్రీమన్యాతో పాటు పలువురు మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో బడులు ప్రారంభించాలి



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఈనెల 12న పునః ప్రారంభం కానున్న పాఠశాలలను పండగ వాతావరణంలో ప్రారంభించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన అన్నారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అన్ని బందులను సర్వాంగ సుంధరంగా తీర్చిదిద్దాలన్నారు. మామిడి తోటరణాలతో అలకరించి పండుగ వాతావరణంలో విద్యార్థులను ఆహ్వానించాలన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్, ఏక రూపు దుస్తులు పాఠశాలలకు చేరే విధంగా చూసుకోవాలని అన్నారు. ఇంటింటికీ తిరిగి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని, ప్రభుత్వ బడుల్లో చేరేవిధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను, ఉచితాలపై అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాలను బట్టి ప్రతీ పాఠశాలలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఇఓ వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా చేయాలని, తరగతి గదులను అందందా తీర్చిదిద్దాలన్నారు. బడులు తెరిచే రోజు పిల్లల తల్లిదండ్రులు, విశ్రాంత ఉద్యోగులను ఆహ్వానించి సమావేశం నిర్వహించాలన్నారు. అంగన్వాడీ టీచర్ల సహకారంతో గ్రామాల్లో ఐదు సం. నిండిన ప్రతీ పిల్లవాడిని కచ్చింతగా ప్రభుత్వం పాఠశాలలో చేర్చే విధంగా కృషి చేయాలన్నారు. పాఠాశాలల ఆవరణలో ఔషద మొక్కలన విరివిగా పెంచాలని, బడిబాట కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్‌డిఓ నీలేష్, జిల్లా విద్యా కో ఆర్టినేటర్‌లు సైదులు, సతీష్, డిపిఎం రంగారావు, నాగజ్యోతి, ఎంపిడిఓ, ఎంఇఓలు ఏపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్ష పదవి ఆర్యవైశ్యులకు కేటాయించాలి



**ప్రజాపక్షం/వైరాః** వైరా పట్టణ కాంగ్రేస్ పార్టీ అధ్యక్ష పదవికి ఆర్యవైశ్యులకే కేటాయించాలని కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌కు కల్వ సుజాత అభిమాన సంఘం రాష్ట్ర నాయకులు గ్రంధి ప్రవీణ్‌కుమార్, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి రాఘవరావు ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. వైరా పట్టణంలో గతంలో అధ్యక్ష పదవిని కాంగ్రేస్ పార్టీ ఆర్యవైశ్యులకే కేటాయించిందని ఆనవాయితీని కూడా కొనసాగించాలని మెజార్టీ కమ్యూనిటీ వర్గమైన మాకు అధ్యక్ష పదవి ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొనాను. ఈ జిల్లా అధ్యక్షులు కాంగ్రేస్ పట్టణ అధ్యక్ష పదవిని ఆర్యవైశ్యులకే కేటాయించే విధంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. వినతిపత్రం అందించిన వారిలో సీనియర్ కాంగ్రేస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శ్రీనివాసరావు, అనుమోలు భాస్కర్‌రావు, రాయల నాగేశ్వరరావు, తాటికొండ రాము, జి.రవికుమార్, మైలవరపు శ్రీనివాసరావు, కొణతం రాజా, కొణతం శ్రీనివాస్, బండారి కృష్ణారావు,, తాటిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడి మృతి



**ప్రజాపక్షం/ నేలకొండపల్లి :** ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో ఈతకొట్టేందుకు వెళ్లి యువకుడు మృతిచెందాడు. స్థానికుల కథనం ప్రకారం... నేలకొండపల్లి మండల పరిధిలోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన రెడ్డిబోయిన హరికృష్ణ (32) తమ కుమారుడు శివరామ్‌ను తీసుకుని మంగళవారం గ్రామంలోని వ్యవసాయ బావిలో ఈతకొట్టేందుకు వెళ్లాడు. తొలుత హరికృష్ణ బావిలో దూకి ఈతకొడుతున్నాడు. కుమారునికి ఈత నేర్పుతానని చెప్పి బావిలో దిగమని అడిగాడు. కానీ కుమారుడు భయంతో రానన్నాడు. హరికృష్ణ ఈతకొడుతూ ప్రమాదవశాత్తు బావిలో మునిగి మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మృతిదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. అప్పటి వరకు అందరితో కలివిడిగా ఉన్న హరికృష్ణ ఒక్కసారిగా మృత్యుఒడిలోకి చేరడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల రోదనలతో గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

## క్లినికల్ శిక్షణ కొరకు 21 లోగా దరఖాస్తు చేసుకోవాలి

**-జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు**

**ప్రజాపక్షం/ఖమ్మం టౌన్ :** ఇంటర్మీడియట్ ఎంఎల్‌టి ఒకేషనల్ కోర్సులో మార్చి 2020 నుండి ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు నేడొక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు ఎంపికైన వారు రూ.1000 లు డిడి రూపంలో చెల్లించాలని ఆయన తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకుని ఎంపిక కాని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు తమ బయోడేటా ఫారంతో పాటు రూ. 10లు పోస్టల్ స్టాంప్ అతికించిన సొంత చిరునామా కవర్, సర్టిఫికెట్ జిరాక్స్ కాపీని జతపరిచి జిల్లా కలెక్టరేట్‌లోని ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూన్ 21లోగా అందజేయాలని రవిబాబు కోరారు.

## కేటీఆర్‌ను కలిసిన లోకిరెడ్డి బన్ను



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** హైదరాబాద్‌లో నందినగర్‌లో తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి, సిరిసిల్ల శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావుని మంగళవారం లక్ష్మీ పురం గ్రామానికి చెందిన యువనాయకులు లోకిరెడ్డి బన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పుష్ప గుచ్ఛం అందజేశారు.